# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 10 గుంటూరు, శనివారం 20- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా గారు





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక( ప్రజా దర్బార్) కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు

ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు.

ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించిన శాసనసభ్యులు కన్నా గారు ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు ...

ఈ సందర్భంగా ప్రజలు. నా దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని, హామీ ఇచ్చారు

## పులిచింతల కృష్ణా రివర్ బ్యాక్ వాటర్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించిన ఎమ్మెల్యే





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** బెల్లంకొండ మండలం ఎమ్మాజీగూడెం గ్రామం వద్ద పులిచింతల కృష్ణా రివర్ బ్యాక్ వాటర్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సత్వరం సమస్య పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు

సమస్యపై గతంలో సీఎం గారికి వినతి పత్రం అందజేసిన విషయాన్ని గ్రామ ప్రజలకు తెలియజేసి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

## హెల్మెట్ వినియోగం పై పెద్దవడుగూరు లో బైకు ర్యాలీ.!!





**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 19 రిపోర్టర్ సి. రాము :** జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు తాడిపత్రి సబ్ డివిజన్ లోని పెద్దవడుగూరు మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో హెల్మెట్ ధారణ గురించి బైకు లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఎస్పీ శ్రీ రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ర్యాలీ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలనే అంశంపై అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తల గాయాల వల్ల ప్రాణనష్టం అధికంగా జరుగుతోందన్నారు. తాడిపత్రి సబ్ డివిజన్లో ఇటీవల జరిగిన ఫ్యాటల్ రోడ్ యాక్సిడెంట్స్ ఘటనల్లో ముగ్గురు తలకు హెల్మెట్ ధరించక పోవడం వల్లనే చనిపోయారన్నారు. అందుకే హెల్మెట్ ధరించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని, భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు.ఈ అవగాహన ర్యాలీలలో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి తో పాటు పెద్దవడుగూరు సిఐ రామసుబ్బయ్య, పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు, ఏఎస్ఐ మధుసూదన్, జమిందార్ మోహన్, జమిందార్ అనుమరు భాష, జమిందార్ లక్ష్మీనారాయణ సిబ్బంది, సచివాలయం సిబ్బంది ప్రజలు ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చనిపోయిన తల్లి .... ఆ కొడుకు చేసిన పనికి అందరూ ఫిదా

**క్రైమ్ కౌంటర్ న్యూస్, డిసెంబర్ 19** కన్నవాళ్లను సరిగా పట్టించుకోని పిల్లలు ఉన్న ఈ రోజుల్లో.. కన్నతల్లి చనిపోయిన తర్వాత కూడా ఆమె ఇష్టాలను గౌరవించి.. ఆమె ఇష్టానుసారం నడుచుకున్నాడు ఓ కొడుకు. తల్లికి జామకాయలు అంటే ఇష్టమని.. ఆమె ఉత్తర క్రియలకు వచ్చినవారికి జామ మొక్కలు

2లో

## హేమంత్ పుట్టినరోజు అందరికి ఆనందం



**బిక్కవోలు క్రైం కౌంటర్ డిసెంబర్ 19** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక గ్రామం పడాలవీర రాఘవ రెడ్డి సత్యవేణి దంపతుల మనుమడు "హేమంత్ వికాస్ రెడ్డి" పుట్టినరోజు సందర్బంగా బాబాయి "సంజీవ్ రెడ్డి "బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మూడు పూటలా అన్నదానం చేసి వారి ఆకలి తీర్చారు.పుట్టిన పిల్లలు ఇంట్లో తిరుగుతూ ఉంటే ఆ ఇల్లు ఆనంద నిలయం గా ఉంటుంది. ఆ పిల్లల భవిష్యత్తు బంగారం లా ఉండాలని కోరుకొంటారు. అలానే వాళ్ళని పెంచుతారు. అదే విధంగా మొదటి పుట్టినరోజు జరుపుకొంటున్న హేమంత్ పెరిగి పెద్దవాడు అయ్యి అందరికీ ఆదర్శం కావాలని చిన్నాన్న సంజీవ్ హేమంత్ పేరుతో అన్నదానం చేశారు. ఈ అన్నదానం లో పాల్గొన్న వృద్ధులు ఆకలి తీర్చుకొని "అన్నదాత సుఖీభవ "అని హేమంత్ ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కె అర్ కె ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చి వారి ఆశీర్వాదం పొందితే అది ఈశ్వరుని వరమే అవుతుంది అని ఇప్పుడు సంజీవ్ కూడా అదే పని చేసారని తద్వారా ఈ వృద్ధుల దీవెనలు హేమంత్ కు ఎప్పుడూ వుంటాయని చెబుతూ హేమంత్ కు అయన దీవెనలు అందజేశారు. బలభద్రపురం ట్రస్ట్ లో ప్రతీ రోజు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం రాత్రి భోజనాలు ఆకలి తో ఉన్నవారికి పెడుతూ పేదలకు అండగా ఉంటున్నారు. ఉదయం 6గంటలకు, మధ్యాహ్నం 11గంటనుండి 1గంట వరకూ, రాత్రిజీ 5గంటల నుండి 7గంటల వరకూ ఎవరు ఆకలి అని వచ్చినా వారికి భోజనం పెట్టి ఆకలి తీరుస్తారు. ఈ రోజు ఈ కార్యక్రమం మొత్తం హేమంత్ పేరుతో జరుపడం జరిగింది అని ట్రస్ట్ చైర్మన్ కృష్ణా రెడ్డి తెలిపారు.

## విడో పెన్షన్ కోసం వృద్ధ మహిళ ఎదురుచూపు.

### అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం శూన్యం



**(బెల్లంకొండ)( క్రైం కౌంటర్) (నాయక్)** భర్త చనిపోయి నాలుగేళ్లు కావస్తున్న విడో పెన్షన్ మంజూరు కాకపోవటంతో ఓ వృధా మహిళా బ్రతుకు భారంగా మారింది. వివరాల్లోకి వెళితే..మండల కేంద్రంలోని బేడ బుడగ జంగాల కాలనీకు చెందిన ఉర రబ్బిక(60) ఏళు , ఆమె భర్త మరణించారు.ఆమె భర్త మరణించి నాలుగేళ్లు కావస్తున్న ఈమెకు విడో పెన్షన్ ఇంకా మంజూరు కాలేదు.ఈమె వయసు 60 సంవత్సరాలు అయినప్పటికీ వృద్ధాప్య పెన్షన్ అయినా మంజూరు కాకపోవటంతో తన బతుకు భారంగా మారిందని ఈ వృద్ధ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.పెన్షన్ మంజూరు చేయాలని అనేకమార్లు మండల అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయిందని వృద్ధ మహిళ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పెన్షన్ మంజూరు కొరకు కార్యాలయాల చుట్టూ తిరిగిన తమ గోడు ఎవరు.పట్టించుకోవడం లేదని ఆమె బోరున విలపిస్తూ ఉంది. అధికారులు ఆ వృద్ధ మహిళ గోడును గుర్తించి ఆమెకు విడో పెన్షన్ లేదా వృద్ధాప్య పెన్షన్ అయినా మంజూరు చేసి ఆ వృద్ధ మహిళను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పెద్దవడుగూరు మండల వాసి.!!



**పెద్దవడుగూరు డిసెంబర్ 19 క్రైమ్ కౌంటర్ న్యూస్ సి. రాము :రిపోర్టర్** పెద్దవడుగూరు. మండలం తెలికి గ్రామ చెందిన జి సుధీర్ కుమార్ రెడ్డి ఎస్ఐ గా ఉత్తీర్ణుడు కావడం జరిగింది. 2025వ బ్యాచ్ చెందిన జి సుధీర్ కుమార్ రెడ్డి మొట్టమొదటిగా తిరుపతి జిల్లా శ్రీ సిటీ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా చార్జ్ తీసుకున్నాడు. ఒక రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి ఎస్సైగా ఉత్తీర్ణుడు కావడంతో తెలుగు గ్రామ ప్రజలు స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యోగంలో అందరి మెప్పు పొందుతూ మరెన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు..

## కార్మికులపై దాడికి నిరసనగా మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా...సీఐటీయూ



క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల : మంత్రి ఇలాకాలో నెల్లూరులో మునిసిపల్ కార్మికుల పై దాడులు జరుగుతున్న కనీసం మంత్రి దాడులను అరికట్టకపోగా కనీసం స్పందించక పోవటం అమానుషం అని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎన్ బాబురావు,ఎం వసంతరావులు అన్నారు.మునిసిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో చీరాల మునిసిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ గత సమ్మె కాలుపు ఒప్పందాలు అమలు చేయాలనీ కోరుతూ,సమ్మె కాలంలో వేతనాలు ఇవ్వాలని పలు డిమాండ్ల కోసం న్యాయపరమైన సమస్యల పై కార్మికులు 42 రోజులుగా నిరవధిక ఆందోళన చేస్తున్నారని అయితే పోలీసులు కార్మికులను నిర్బంధించి వారిపై లాఠీచార్జి చేయటం దుర్మార్గమైన చర్య దీన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ఈ ఘటనను ఖండిస్తూ చీరాల మునిసిపల్ కార్యాలయం వద్ద మునిసిపల్ కార్మికులు కార్మికులు ధర్నా నిర్వహించడం జరిగింది అన్నారు.కార్మికులు న్యాయమైన డిమాండ్ల కోసం ఆందోళన చేపడుతున్నప్పటికీ సమస్యల పరిష్కారానికి అధికారులు స్పందించకపోవడమే కాకుండా కార్మికులపై దాడులకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు.కావున కార్మికుల పై జరుగుతున్న దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.మున్సిపల్ పనులను అవుట్‌సోర్సింగ్ విధానంలో కొనసాగించడం తక్షణమే ఆపాలని సమ్మె కాలానికి జీతాలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు ఉద్యోగ భద్రత, హక్కులను కల్పించాలని కోరారు.ఇప్పటికైనా మునిసిపల్ శాఖ మంత్రి తక్షణమే స్పందించి అధికారులతో, కార్మిక సంఘం నాయకులతో చర్చలు జరిపి కార్మికులు న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ జిల్లా నాయకులు గుంటగాని ఇమ్మానియెల్, వై. సింగయ్య, చీరాల మునిసిపల్ యూనియన్ నాయకులు గేరా క్రాంతి సాగర్, నాగరాజు, స్వరూప, భవానిసిఐటీయు నాయకులు ఐ.వి. ప్రసాద్, పి శ్రీనివాసరావు, శీలం రవికుమార్, బడుగు కుమారి, మానికల పాపమ్మ, అత్తలూరి తిరుపతమ్మ, గుంట గాని ఆదిలక్ష్మి ఎండ్లూరి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన



క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల : కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్ట స్ఫూర్తిని దెబ్బతీస్తూ చేస్తున్న మార్పులను వ్యతిరేకస్తూ సీపీఎం చీరాల ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చీరాల కొట్ల బజార్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ చీరాల ప్రాంతీయ కమిటీ కార్యదర్శి ఎన్ బాబురావు మాట్లాడుతూ ఉపాధిని హక్కుగా ఎత్తేసి ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పథకంగా మార్చేప్రయత్నం చేస్తున్నారు అన్నారు. ఎక్కడన్నా పని ఉంటే ఉపాధి పథకం వర్తిస్తుంది. లేకుంటే లేదు. ఉపాధిహామీ చట్టం అమలుకు ఇప్పటిదాకా కేంద్రం 90%, రాష్ట్రం 10% ఖర్చు చేస్తున్నాయి. దానిని మార్పు చేస్తూ కేంద్రం 60% మాత్రమే కేటాయిస్తుంది. మిగిలినది రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి. ఇది పూర్తిగా నష్టదాయకం అన్నారు. ఇది అమల్లోకి వస్తే మన రాష్ట్రంలో 7వేల కోట్ల రూపాయల ఖర్చులో రాష్ట్రం రూ. 2,800 కోట్లు భరించాల్సి వస్తుంది. అవిధంగా రాష్ట్రాలపై భారం పడుతుంది. దీనివల్ల ఉపాధిహామీ పథకానికి కేంద్రం నిధుల్లో కోత విధించడం ఈ పథకాన్ని నెరవేర్యం చేయడంలో భాగమే అన్నారు. అంతేకాకుండా ఇతర ఏ పనులు లేనప్పుడు ఎప్పుడైనా ఏడాదిలో 100 రోజుల పని పొందే పనిహక్కు గత 2005 చట్టంలో ఉంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దానిని కూడా మార్చి ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాంతాల్లో, తేదీలలో మాత్రమే చేయడానికి వీలుగా చట్టాన్ని మార్చారు. పని దినాలు 100 రోజుల నుండి 125 రోజులకు పెంచినట్లు ప్రభుత్వం ఆర్భాటంగా చెబుతున్నా దీనికి తగ్గ నిధులు పెంచే ప్రయత్నం లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా ఉన్న ఈ పథకం పేరును వికసిత భారత్ జి రాంజీ అనే పేరు వచ్చేలా మార్చి, మతంరంగు పులిమే ప్రయత్నం చేశారు. పనిచేసే చోట్ల ప్రమాదాలు జరిగినా, కనీస సౌకర్యాలు లేకున్నా, వేతనాలు ఆలస్యం అయినా రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటున్నది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకి ఇప్పటివరకు రక్షణగా ఉన్న చట్టాన్ని నిర్వీర్యం చేయడం కోసమే ఈ మార్పులు చేపట్టారని అన్నారు.

ఈ మార్పులను వెనక్కి తీసుకొని పాత పద్ధతుల్లోనే ఉపాధి హామీ కేంద్ర ప్రభుత్వం తన నిధులతో నిర్వహించాలని పని దినాలు పెంచాలని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం వసంతరావు హైవే ప్రసాద్ జి ఇమాన్యుల్ పి.శ్రీనివాసరావు, డి.మోషే, యు. సాంబయ్య, గోపి, రాంబాబు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మాజీ గూడెంలో ప్రజల వద్దకు ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ : ప్రజల వద్దకు ప్రవీణ్ ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు పర్యటన కార్యక్రమాన్ని 21వ రోజు బెల్లంకొండ మండలం ఎమ్మాజిగూడెం గ్రామంలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే. రెవెన్యూ అధికారులు ఆన్లైన్ సమస్యలను వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలన్న ఎమ్మెల్యే. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్న ఎమ్మెల్యే. గ్రామ స్థాయి నుండి ప్రజల సమస్యల పరిష్కారం,గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రజల వద్దకు ప్రవీణ్ పర్యటన కార్యక్రమం కొనసాగుతుందన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి , బీసీ సెల్ పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు గుంజా గంగారావు, ఎమ్మార్వో , ఎండిఓ మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

---

పంపిణీ చేశాడు. ఈ ఘటన అయ్యగారి పాలెం గ్రామంలో చోటుచేసుకుంది. యేటూరు లక్ష్మీ కాంతమ్మ అనే మహిళ.. ఇటీవల కాలం చేశారు. అయితే తల్లికి జామ కాయలు అంటే ఇష్టమనే కారణంతో.. లక్ష్మీకాంతమ్మ తనయుడు యేటూరు కిషోర్ రెడ్డి.. తల్లి దశదినకర్మలకు హాజరైన వారికి జామ మొక్కలు బహూకరించారు. తల్లి ఉత్తర క్రియలకు వచ్చిన బంధుమిత్రులకు.. జామ మొక్కలు అందించి.. ఆ చెట్టు బతికి ఉన్నంత కాలం.. తన తల్లి గుర్తు ఉండేలా ఓ మంచి ప్రయత్నం చేశాడు. ఇందుకోసం యేటూరు కిషోర్ రెడ్డి.. ఓ ట్రక్కులో జామ మొక్కలు తెప్పించారు. వాటిని తల్లి ఉత్తర క్రియలకు వచ్చిన బంధుమిత్రులకు అందజేశారు. దీంతో యేటూరు లక్ష్మీకాంతమ్మ ఉత్తర క్రియలకు వచ్చిన బంధుమిత్రులు.. కిషోర్ రెడ్డి చేసిన పనిని అభినందించారు. కన్న తల్లి చనిపోయిన తర్వాత కూడా ఆమె అభిప్రాయాలు, ఇష్టాయిష్టాలను గౌరవిస్తున్నారని ప్రశంసించారు. అలాగే తల్లికి ఇష్టమైన జామ మొక్కను అందించడం ద్వారా.. తమ బంధువుల ఇంట్లోనూ తల్లి స్మృతులు ఎప్పటికీ ఉండేలా మంచి పని చేశాడని అభినందిస్తున్నారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూర్చడానికి, వారికి మోక్షం సిద్ధించడానికి.. కుటుంబసభ్యులు ఇలా ఉత్తర క్రియలు నిర్వహిస్తూ ఉంటారు. ఇందులో భాగంగా శాస్త్రోక్తంగా పూజలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. మరణించిన వారి గుర్తుగా.. ఉత్తర క్రియలకు హాజరైన వారికి.. ఏదో ఒక వస్తువు అందిస్తుంటారు.అయితే కిషోర్ రెడ్డి.. తన తల్లికి ఇష్టమైన జామ మొక్కలు అందించి.. తన తల్లికి మరణమనేది లేకుండా చేశాడని గ్రామస్థులు, బంధువులు అభిప్రాయపడుతున్నారు. ఆమె మరణం అంతం కాదని... ఆమె జ్ఞాపకం జామ చెట్లుగా పెరిగి, నీడను, ఫలాలను అందించడమే కాకుండా.. భావితరాలకు కూడా గుర్తుండేలా చేస్తుందని అభిప్రాయపడుతున్నారు.

## ప్రజా దర్బార్లో ప్రజలనుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

### ప్రజా దర్బార్ కు 236 అర్జీలు



క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ వేటపాలెం : ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 236 అర్జీలు దాఖలయాయని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ హాజరయ్యారు. ఎమ్మెల్యే కొండయ్య ప్రజల వద్ద నుండి స్వయంగా సమస్యల వినతుల అర్జీలను స్వీకరించారు. మొత్తం 236 అర్జీలలో ఇంటి నిర్మాణాల కోసం మరియు ఇంటి స్థలాల కోసం 86, పింఛన్లు కొరకు 140, ఇతర సమస్యలపై10 అర్జీలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతువరపు జనార్ధన్ , మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు , చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, కారంపూడి పద్మిని, నాగలక్ష్మి ఉసిరిపాటి సురేష్ వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బాలస్వామికి నివాళులు అర్పించిన బ్రహ్మయ్య, రమేష్



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండలం లోని పాటిబండ్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కాకుమాను బాలస్వామి అనారోగ్యంతో మృతిచెందెను విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కెన సాగర్ ఏరువా బాల్రెడ్డి పాటిబండ్ల యోహాను నీసు రమేష్ షేక్ కరిముల్లా పాటిబండ్ల రత్తయ్య తదితరులు బాలస్వామి పార్ధివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు

## మెదరమెట్లలో పోలియోపై అవగాహన ర్యాలీ!



కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ మేదరమెట్ల లోని ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో శుక్రవారం పోలియోపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ చిట్టిబాబు పాల్గొన్నారు. స్థానిక గాంధీ బొమ్మ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించండి...అంగవైకల్యాన్ని నిర్మూలించండి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిట్టిబాబు మాట్లాడుతూ పోలియో రహిత నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈనెల 21వ తేదీన అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, బస్టాండ్ సెంటర్లు, స్లమ్ ప్రాంతాలలో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ చిట్టిబాబు తెలియచేశారు. తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ బ్రహ్మానందం, హెల్త్ అసిస్టెంట్ సతీష్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిడిపిఓ లను అభినందించిన ఎమ్మెల్యే ఏలూరి!



పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును శుక్రవారం విజయవాడలోని కార్యాలయం నందు ఇంకొల్లు సిడిపిఓ సులోచన రాణి, పర్చూరు సిడిపిఓ సుభద్ర లు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అంగన్వాడీ ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న మెరుగైన సేవలను గురించి వారు ఎమ్మెల్యే కు వివరించారు. ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రభుత్వం అందించిన 5 జి ఫోన్లను టీచర్లకు పంపిణీ చేయించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న సిడిపిఓ సులోచన రాణి, సుభద్రలను ఎమ్మెల్యే అభినందించారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తారని ఎమ్మెల్యే వారికి తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాల నివారణలో ప్రజలు పోలీసులకు సహకరించాలి... ఎస్ ఐ జనార్ధన్



క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ వేటపాలెం : ప్రజలతో నేరుగా మమేకమై గ్రామ సమస్యలను తెలుసుకునే లక్ష్యంతో వేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జనార్ధన్ ఆధ్వర్యంలో దేశాయిపేట పంచాయతీలో 'పల్లె నిద్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రాత్రి బస చేసి స్థానికుల నుంచి భద్రత, శాంతి భద్రతలు, సామాజిక సమస్యలపై అభిప్రాయాలు సేకరించారు.గ్రామంలో జరుగుతున్న చిన్నపాటి వివాదాలు, అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు నిర్భయంగా సమాచారం అందించాలని ఎస్ఐ జనార్ధన్ కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, నేరాల నివారణలో పోలీసులకు సహకరించాలని సూచించారు. మహిళల భద్రత, రాత్రి వేళల్లో గస్తీ పెంపు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై చర్చ జరిగింది.పల్లె నిద్ర కార్యక్రమంతో పోలీస్%–%ప్రజల మధ్య విశ్వాసం పెరుగుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పంచాయతీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హెల్మెట్ తలకు భారం కాదు... మీ ప్రాణాలకు రక్షణ కవచం..

మిమ్మల్ని నమ్ముకున్న మీ కుటుంబ సభ్యుల భవితకు భరోసా.. భద్రత
హెల్మెట్ ను నిర్లక్ష్యం చేయకండి ఇకపై హెల్మెట్ లేని ప్రయాణం మద్యం తాగి వాహనాలు నడపడం బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడం నేరం... కేసులు.. జరిమానా తప్పదు




క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ డిసెంబర్ 19వరదయ్య పాలెం మండలం కువ్వకుల్లిలో సీసీఎల్ కంపెనీ వద్ద కార్మికులకు ఎస్సై మల్లికార్జున్ అవగాహన హెల్మెట్ అనేది తలకు భారం కాదనీ, విలువైన మీ ప్రాణాలకు మీ జీవితానికి రక్షణ కవచం అని, అంతేకాకుండా మిమ్మల్ని నమ్ముకున్న మీ కుటుంబ సభ్యుల భవితకు భద్రత, బరోసా అని ఎస్సై మల్లికార్జున్ తెలిపారు వరదయ్య పాలెం మండలం కువ్వకుల్లిలో సీసీఎల్ కంపెనీ వద్ద కార్మికులకు ఎస్సై మల్లికార్జున్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా ఎస్సై మల్లికార్జున్ మాట్లాడారు ఇకపై హెల్మెట్ లేకుండా వాహనం నడిపడం, మద్యం తాగి వాహనాలు నడపడం బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడం చట్టరీత్య నేరమని దీనిపై పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని జైలుశిక్ష పడివేల జరిమానా తప్పదనీ ఎస్సై హెచ్చరించారు

# ఆర్ట్ వర్కర్స్ & పెయింటర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ చీరాల : సర్వ మానవాళి పాప పరిహారార్థం దైవ కుమారుడు యేసుక్రీస్తు మానవరూపంగా భూమిపై అవతరించిన పర్వదినమే క్రిస్మస్ అని, ఈ పండుగ శుభాలు అందరికీ అందాలని ప్రజావేదిక వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి యేసురత్నం ఆకాంక్షించారు.
శుక్రవారం చీరాలలోని జెకెసి కాంప్లెక్స్‌లో తేజస్విని ఆర్ట్స్ పద్మారావు ఆధ్వర్యంలో ఆర్ట్ వర్కర్స్ %ఁ% పెయింటర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, కళాకారులు, పెయింటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని పంచుకున్నారు.
కార్యక్రమానికి ముందుగా గుమ్మడి యేసురత్నం క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించగా, అనంతరం దైవ సేవకులు గుమ్మడి రత్నప్రకాశ్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు. యేసుక్రీస్తు దైవ కుమారుడై ఉండి మానవుడిగా భూమిపై అవతరించిన పర్వదినాన్ని క్రిస్మస్‌గా జరుపుకుంటామని పేర్కొన్నారు. నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగుతున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, యేసుక్రీస్తు బోధనలు,ప్రేమ, శాంతి, సేవ భావనలను వక్తలు విశదీకరించారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు.
సొసైటీ నాయకులు మాట్లాడుతూ, ఆర్ట్ వర్కర్స్ మరియు పెయింటర్ల సంక్షేమానికి




సంఘం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఇలాంటి వేడుకలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని అన్నారు. సభ్యులంతా ఐక్యంగా ఉండి వృత్తి అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమం చివరలో పాల్గొన్న వారందరికీ స్వీట్లు పంపిణీ చేసి, ప్రేమ విందు ఏర్పాటు చేశారు. శాంతి, సౌభ్రాతృత్వ సందేశంతో సెమీ క్రిస్మస్ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు బి. నాగరాజు మణి, శ్రీను, సురేష్ బాబు, రాజా రవివర్మ, ఆర్టిస్ట్ అసోసియేషన్ చీరాల పద్మారావు (తేజస్వి ఆర్ట్స్), బాలాజీ, వై.బాబు, కే.దాసు, యాకోబు, చంద్ర, సిహెచ్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ తిరుపతి జిల్లాలోని గిరిజన భవనంలో ఈరోజు దివ్యాంగుల సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ సంస్థ తరపున జడపల్లి మురళి గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఘనంగా దివ్యాంగులదినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి చిత్తూరు జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ సార్ పాల్గొని దివ్యాంగుల అన్ని రంగాల్లో ముందుకు ఉండాలని ప్రభుత్వం కూడా దివ్యాంగులకు అనేక రకాల సహాయ సహకారాలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగుల అందరూ కూడా స్వయం ఉపాధి స్వావలంబన వైపు అందరూ అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా రాజ్ భవన ముఖ్య అధికారి యువరాజు సార్ మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని విషయాలను కూడా సున్నితత్వంతో ఆలోచిస్తూ, ఉన్న అవకాశాలను అందుపుచ్చుకొని ముందుకు వెళ్లాలని సందర్భంగా తెలిపారు ఉమ్మడి చిత్తూరు జిల్లా దివ్యాంగ నాయకులు కొంతం చంద్రశేఖర్ లిమరియు మురళి మాట్లాడుతూ మా దివ్యాంగులకు అన్ని రంగాల్లో ప్రత్యేకమైనటువంటి సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు లిజడపల్లి మురళి గౌడ్ లి మాట్లాడుతూ దివ్యాంగులకు సేవ చేయటం నా పూర్వజన్మ అదృష్టమని అందుకోసమే నేను ఈ దివ్యాంగుల సేవాసమితి సంస్థను స్థాపించి దివ్యాంగుల సమస్యలకు శక్తి వీ శక్తి మేర పరిష్కారాలు చూపుతూ దివ్యాంగులకు ఓపిక ఉన్నంతవరకు కాదు ఊపిరి ఉన్నంతవరకు సేవలు చేస్తానే ఉంటానని ఈ సందర్భంగా వారు తెలిపారు తదనంతరం దివ్యాంగ నాయకులకు దివ్యాంగ సంగా తదనంతరం దివ్యాంగ నాయకులకు దివ్యాంగ సంఘాలకు అవార్డులతో శాలువాలతో జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమానికి అనేక సంఘాల ముఖ్య ప్రతినిధులు పాల్గొని వారి వారి సందేశాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వందలాదిమంది దివ్యాంగులు పాల్గొని అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది .
కార్యక్రమానికి ముఖ్యంగా దివ్యాంగుల సేవా సమితి జిల్లా నాయకులు అత్యంత సేవలు అందించడం జరిగింది వారందరికీ కూడా కృతజ్ఞతలు
లిఅభినందనలతోలిజిల్లా కమిటీ %+% రమేష్ %దీ% శ్రీనివాసులు,సుచేంద్ర,రఫీ,హేమంత్ కుమార్,సుధాకర్,శ్రీనివాస్ రావ్,చాన్ భాషా,ఆసిఫ్,గోపి మాధవ్
మీ
దివ్యాంగుల సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్

## అరబిక్ క్యూ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవడిసెంబర్ 19, తిరుపతి రూరల్ మండలం ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలో అరబిక్ క్యూ రెస్టారెంట్ పునః ప్రారంభోత్సవం .రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి . తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కి పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు ,దుశ్శాలావతో సత్కరించిన రెస్టారెంట్ యాజమాన్యం. స్థానిక కూటమి నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి అరబిక్ క్యూ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ రాప్తాడు పర్యటన సందర్భంగా లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు మాధవ్‌కు 41ఏ నోటీసులు ఇచ్చిన పోలీసులు



(క్రైమ్ కౌంటర్ న్యూస్), డిసెంబర్ 19 ఎంపీ గోరంట్ల మాధవ్ ఈరోజు తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. మంత్రి నారా లోకేశ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యల కేసులో పోలీసులు ఆయనను ప్రశ్నించారు. విచారణ అనంతరం, తదుపరి విచారణకు సహకరించాలని సూచిస్తూ సీఆర్పీసీ 41ఏ కింద నోటీసులు జారీ చేసి పంపించారు. కొన్ని రోజుల క్రితం వైసీపీ అధినేత జగన్ రాప్తాడు పర్యటన సందర్భంగా పోలీసులు సరైన భద్రత కల్పించలేదని గోరంట్ల మాధవ్ ఆరోపించారు. ఈ క్రమంలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన మంత్రి నారా లోకేశ్‌పై తీవ్రమైన, అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన టీడీపీ నేతలు, తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.టీడీపీ నేతల ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు, గోరంట్ల మాధవ్‌పై కేసు నమోదు చేశారు. ఈ కేసులో భాగంగానే ఇవాళ ఆయనను విచారణకు పిలిపించారు. పోలీసులు ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకుని, కేసు దర్యాప్తుకు పూర్తిగా సహకరించాలని నోటీసులు అందించారు.

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించండి





-పల్స్ పోలియో ను విజయవంతం చేద్దాం
-పల్స్ పోలియో అవగాహన ర్యాలీ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
-అంజేరమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆదిమూలం

**క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవడిసెంబర్ 19,**నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని, ఈ నెల 21న ఆదివారం ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నారాయణవనంలో వైద్య శాఖ అధికారులు, సిబ్బంది నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని 5 ఏళ్ల లోపు చిన్న పిల్లలు అందరికీ ఆదివారం తప్పక పోలియో చుక్కలు వేయించాలన్నారు అంజేరమ్మ తల్లీ అందరినీ చల్లగా చూడాలిఅంజేరమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వేడుకున్నారు. వడమాలపేట సమీపంలో ఉన్న అంజేరమ్మ అమ్మవారి ఎమ్మెల్యే శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే ఆదిమూలం కు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు.

# ప్రజల గుండెల నుంచి మహాత్మా గాంధీ గారిని చేరపలేరు



**క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ** శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(%వీచీ=జు+టా%) నుండి మహాత్మా గాంధీ గారి పేరును తొలగించిన నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం నందు గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు కట్టుకొని జిల్లా డిసిసి అధ్యక్షులు బాల గురవం సారథ్యంలో నిరసన తెలియజేసిన కాంగ్రెస్ నేతలు.

%ఐజజ% అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ నేడు సమాజంలో ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నటువంటి మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ గారని భారతదేశ స్వాతంత్ర్యం కోసం సర్వం ధారపోసిన మహనీయుడు గాంధీ గారని ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల మహానేత గాంధీ గారని, రాబోవు రోజుల్లో దేశ కరెన్సీ నందు కూడా గాంధీ గారి బొమ్మను తీసివేస్తారేమోనని సందేహం వ్యక్తం చేశారు.

తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశ జాతిపిత ప్రపంచ దేశాలకు అహింసా శాంతి సందేశాలను తెలియజేసిన దార్శినికుడు భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలిసే విధంగా చేసినా గొప్ప వ్యక్తి,భారతదేశానికి స్వాతంత్రం వచ్చేవరకు అలుపెరగని పోరాటం చేసి స్వాతంత్ర్య తీసుకువచ్చినటువంటి మహనీయుడు, జాతిపితగా ప్రతి ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయినటువంటి మహానేత గాంధీ గారిని అవమానపరుస్తూ నేడు పార్లమెంట్లో బిల్లును ప్రవేశ పెట్టడం యావత్ భారత దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే లక్ష్యంగా నేటి ప్రభుత్వాల చర్యలు ఉన్నాయని ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ కాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంట మండల యువజన అధ్యక్షులు ఆసిఫ్, నాగరాజు, అల్లావుద్దీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు

# కమ్యూనిస్టుల కంచుకోటను బద్దలు కొట్టిన కాషాయం : జల్లి మధుసూదన్.





**క్రైం కౌంటర్ ప్రతినిధి:::కె రాఘవ** కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో మొట్టమొదటిసారిగా భారతీయ జనతా పార్టీ మేయర్ సీటును కైవసం చేసుకోవడం దేశ రాజకీయ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిందని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ హర్షం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సాధ్యమైన ఈ ఘన విజయం, గత అనేక సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, బజరంగ్‌దళ్‌తో పాటు బీజేపీ శ్రేణులు నిరంతరంగా చేసిన కృషి, ప్రాణత్యాగాలు, అంకితభావానికి వచ్చిన సార్థక ఫలితమని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలు అయిన సీపీఎం, సీపీఐల గట్టి ఆధిపత్యానికి విరుద్ధంగా బీజేపీపై ప్రజలు విశ్వాసం ఉంచి ఈ చారిత్రక విజయం అందించారంటే, అది దేశవ్యాప్తంగా మారుతున్న రాజకీయ దృక్పథానికి నిదర్శనమన్నారు. జాతీయవాదం, అభివృద్ధి, మంచి పాలన అనే బీజేపీ సిద్ధాంతాలను కేరళ ప్రజలు ఆదరించడమే ఈ విజయంలో ప్రతిఫలించిందని, ఇది కేవలం ఒక మేయర్ సీటు గెలుపు మాత్రమే కాకుండా కేరళలో బీజేపీ భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని మధుసూదన్ పేర్కొన్నారు. ఈ విజయంతో కేరళలో కొత్త రాజకీయ అధ్యాయం ప్రారంభమైందని, రానున్న రోజుల్లో బీజేపీ మరింత బలంగా ప్రజల మధ్య నిలిచి సేవాభావంతో ముందుకు సాగుతుందని తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్ రూపొందిస్తామని హామీ

**(క్రైమ్ కౌంటర్ న్యూస్), డిసెంబర్ 19** రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో సరదాగా, స్ఫూర్తిదాయకంగా గడిపారు. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన 'హలో లోకేశ్' ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు వ్యక్తిగత, రాజకీయ, సామాజిక ప్రశ్నలకు ఆయన ఎంతో ఓపికగా, ఆసక్తికరంగా సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ ఎన్.శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఓ విద్యార్థిని మీ అమ్మగారు మిమ్మల్ని మొదటిసారి ఎప్పుడు, ఎందుకు కొట్టారు అని అడిగిన ప్రశ్నకు లోకేశ్ నవ్వుతూ స్పందించారు. మా అమ్మ ఇప్పటికీ రెండు దెబ్బలు కొడతారు. తల్లికి చెప్పలేని ఏ పనీ చేయకూడదని చాగంటి గారు చెప్పారు. నేను ఈ స్థాయికి రావడానికి కారణం మా అమ్మగారే. ఆమె నుంచే క్రమశిక్షణ నేర్చుకున్నాను. అమ్మ ప్రేమ అనేది షరతులు లేనిది. ప్రతి ఒక్కరూ తల్లిని గౌరవించాలి అని ఆయన ఉద్వేగంగా చెప్పారు. ఇక, మీ ఫస్ట్ క్రష్ ఎవరు అని మరో విద్యార్థి ప్రశ్నించగా తన భార్య బ్రాహ్మణి తన మొదటి, చివరి క్రష్ అని తెలిపారు. తనను కాలేజీలో ఎవరూ ర్యాగింగ్ చేయలేదని, అందరితో స్నేహంగా ఉండేవాడినని స్పష్టం చేశారు. రాజకీయాల్లోకి రావడానికి గల కారణాన్ని వివరిస్తూ 2004-05 సమయంలో రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నాను. మా నాన్నగారికి ప్రజల నుంచి లభించే గౌరవాన్ని చూసి స్ఫూర్తి పొందాను. ఆయనకు దక్కిన గౌరవం నాకూ దక్కాలని అహర్నిశలు కష్టపడుతున్నాను అని లోకేశ్ తెలిపారు. అవినీతిని అరికట్టేందుకు సంస్కరణలు కీలకమని, 'మిత్ర వాట్సాప్ గవర్నెన్స్' ద్వారా వెయ్యికి పైగా సేవలు అందిస్తున్నామని వివరించారు. ఉన్నత విద్యపై తన విజన్‌ను పంచుకుంటూ,పాఠ్యాంశాలు పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా ఉండాలి. అందుకే కరిక్యులమ్‌ను పునఃసమీక్షిస్తున్నాం. పరిశోధనలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. వచ్చే ఏడాది నుంచి పరిశోధనలకు ఎక్కువ నిధులు కేటాయించాలని ప్రధాని కూడా భావిస్తున్నారు. స్థానిక పరిశ్రమలతో విద్యార్థులకు అనుసంధానం పెంచాలి" అని ప్రిన్సిపల్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. విద్యార్థుల ఆత్మహత్యల అంశంపై స్పందిస్తూ ఓటమి ఎదురైనప్పుడు కుంగిపోకూడదు. 2019లో మంగళగిరిలో నేను ఓడిపోయినా, కసితో పనిచేసి గెలిచాను. ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు. విద్యార్థుల్లో మానసిక స్థైర్యం నింపేందుకు, ఆత్మహత్యల నివారణకు ప్రత్యేకంగా ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తాంఅని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ మేఘా స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించాలి

జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో మరియమ్మ



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ వేటపాలెం:** ఏకీకృత కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని జీఎస్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవోహొజున్ను మరియమ్మహొతెలిపారు. శుక్రవారంహొమండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించినహొసమావేశంలోహొఆమెహొమాట్లాడారు. ప్రతిహొకుటుంబానికి ప్రయోజనం కలిగే విధంగా ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ఇచ్చే నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 18 నుంచి 2026 జనవరి 12వ తేదీ వరకు ఏకీకృత కుటుంబ సర్వే ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఇంటింటికి గ్రామ సచివాలయం సిబ్బంది సర్వే కోసం వచ్చిన సమయంలో ప్రజలు సహకారం అందించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులతో పాటు గ్రామ సచివాలయంలో పనిచేసే అన్ని శాఖల ఉద్యోగులకు ఈ సర్వే గురించి శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణ పొందిన సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల సమగ్ర సమాచారం సేకరిస్తారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకుహొఅర్హులైన పేదలకు సక్రమంగా అందించాలనే ఉద్దేశంతో అత్యంత పారదర్శకంగా సర్వేను చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఉద్యోగులు అలసత్వం వహించకుండా అంకిత భావంతో ప్రజలతో మమేకమై వారి సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధికి సంబంధించిన వివరాలను పక్కాగా సేకరించి, మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు.

# అంగన్ వాడీలకు 5 జీ మొబైల్స్ పంపిణీ

- కేంద్రాల బలోపేతానికి పటిష్ట చర్యలు
- మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యం
- సెంటర్ల ద్వారా పారదర్శకంగా సేవలు
- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి





**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,మాచర్ల ప్రాజెక్ట్ అంగన్ కేంద్రాల బలోపేతానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మాచర్ల ఎమ్మెల్యే అన్నారు. స్థానిక మాచర్ల శాసనసభ్యుల జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతులు మీదుగా శుక్రవారం స్థానిక గుంటూరు రోడ్డులో ఉన్న స్వామి వివేకానంద మెడిటేషన్ భవనం నందు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన మొబైల్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని అంగన్ వాడి టీచర్లకు 5జీ మొబైల్స్ ను అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం బాల్య వివాహాలకు నిర్మూలనను సామాజీక బాధ్యతగా తీసుకోవాలని అంగన్వాడీలతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్ వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులు,చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. దీంతోపాటు చిన్నారులకు ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. తాజాగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ కార్యకర్తలకు 5జీ మొబైల్స్ పంపిణీ చేస్తున్నామని,ప్రజలకు అందించే సేవలను ఎప్పటికప్పుడు నమోదు చేయడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్ వాడీ కేంద్రాల్లో గ్యాస్ సిలిండర్లు,ఇతర మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తోన్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుంటూ అంగన్ వాడీ కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో కృష్ణవేణి,సూపరైజర్లు జ్యోతి,అన్నపూర్ణ, దుర్గా,ఉమాదేవి, సామాజీకవేత్త గోవిందరెడ్డి,కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com